GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శనివారం- మే 03-2025 పేజీలు : 3



## విజింజం అంతర్జాతీయ ఓడరేవు

### ప్రారంభం చేసిన ప్రధానమంత్రి మోదీ

**టి మీడియా, మే 2 ,తిరువనంతపురం :**
గడిచిన 10 ఏళ్లలో భారత ఓడరేవుల సామర్థ్యం రెట్టింపు అయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. పోర్టుల సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని వివరించారు. నావికుల సంఖ్యలో ప్రపంచంలోని తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్న ప్రధాని, టర్న్‌రౌండ్ సమయం 30శాతం తగ్గిందని తెలిపారు. ఇంతకుముందు 75 శాతం భారత షిప్‌మెంట్ కార్యకలాపాలు విదేశీ ఓడరేవులలో నిర్వహించడం వల్ల దేశం చాలా ఆదాయాన్ని నష్టపోయిందని తెలిపారు. తిరువనంతపురంలో రూ. 8వేల867 కోట్లతో నిర్మించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవును సీఎం పినరయి విజయన్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ సమక్షంలో మోదీ ప్రారంభించారు.ఈ క్రమంలోనే మాట్లాడిన ప్రధాని మోదీ, ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చాలామందికి చేస్తుందని

మిగతా 3లో

# అమరావతి నగరం కాదు ఒక శక్తి

## తెలుగులో ప్రధాని మోదీ

-

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**టీ మీడియా, మే 2,వెలగపూడి :**
అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని అన్నారు. రూ.49 వేల విలువైన రాజధాని నిర్మాణాలు శంకుస్థాపన అనంతరం ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. రాజధాని కోసం వేలాది ఏకరాలు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనదని అన్నారు. అమరావతి స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు ఉందన్నారు.. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ ను చూడబోతున్నామని మోదీ పేర్కొన్నారు. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అంటూ బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇదని ప్రశంసించారు.ఇప్పుడు తాను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నారనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందన్నారు. ఇవి శంకుస్థాపనలు కాదు..ఏపీప్రగతికి,వికసిత్భారత్‌కునిదర్శనమనిపేర్కొన్నారు.స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్నారు. రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుందన్నారు ప్రధాని.ఏవైనా పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తిచేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం, పెద్దపెద్ద పనులు పూర్తిచేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు.రైల్వే





ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది.మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది.సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి.రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17 వేల కోట్లు సాయం చేశాం.పీఎం సమ్మాన్ నిధి ద్వారా రైతులకు సాయం చేస్తున్నాం.వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే పేదలు, యువత అభివృద్ధి చెందాలిఅన్నారు.గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం,ఏపీకి వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాంఅన్నారు.

**చంద్రబాబుని చూసి నేర్చుకున్నా**



నేను గుజరాత్ సీఎంగా ఉండగా, నాడు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నారు. టెక్నాలజీ, ఐటీ విషయంలో నాడు చంద్రబాబు రు చూపించిన చొరవ దగ్గరుండి తెలుసుకునే వాడిని. అప్పుడు తెలుసుకున్న విషయాలు ఈ రోజు మీ ముందు నేను చేయగలుగుతున్నాను అని మోదీ ప్రస్తావించారు. నా అనుభవంతో చెప్తున్నా, ఈ దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు చేయలన్నా, వేగంగా చేయలన్నా, క్వాలిటీతో చేయలన్నా చంద్రబాబుని మించి వారు లేరని ప్రశంసించారు మోదీ..

శంకుస్థాపన **చేసిన ప్రాజెక్టుల వివరాలు**
రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణిప్రయోగకేంద్రం,రూ.100 కోట్లతోవిశాఖలో డీపీఐఐటీచేపట్టే యూనిటీమాల్స్, రూ.293కోట్లతో గుంతకల్ వెస్ట్‌మల్లప్పగేట్ ఆర్‌యూబీనిర్మాణం.3,716 కోట్లతో ఆరు జాతీయ రహదారుల ప్రాజెక్టులు.

# మూడేళ్లల్లో రాజధానిని పూర్తి చేస్తాం

### అమరావతి చరిత్రలో మోదీ ఉంటారు

### పునఃప్రారంభ సభలో సీఎం చంద్రబాబు

**టీ మీడియా, మే 2,వెలగపూడి :** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈరోజు శాశ్వతంగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పనులకు శంకుస్థాపన జరిగిందని, దురదృష్టవశాత్తు ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ చేతుల మీదుగానే ఆ పనులు పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లల్లో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని, మళ్లీ మోదీనే వచ్చి రాజధాని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

**మోదీ వెంటే ఉంటాం..**
గతంలో తాను ప్రధాని మోదీని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆహ్లాదంగా ఉండేవారని, కానీ ఇటీవల కలిసినప్పుడు మాత్రం చాలా గంభీరంగా కనిపించారని ముఖ్యమంత్రి తెలిపారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధ ఆయనలో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మోదీ జీ, మేమంతా మీ వెంటే ఉన్నాం. వందేమాతరం, భారత్ మాతాకీ జై" అంటూ తాము ప్రధాని వెంటే నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు ప్రకటించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని చంద్రబాబు ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా



మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేనాటికి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానంలో ఉందని, ఇప్పుడు ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అభివృద్ధితోపాటు.. పేదరిక నిర్మూలన..**
ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పేదరిక నిర్మూలనకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. ఇటీవల కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఇది కేంద్రం తీసుకున్న గొప్ప నిర్ణయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి పునఃప్రారంభంతో రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు

### సోనియా, రాహుల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు



**టి మీడియా, మే 2,ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన పీఎంఎల్ఏ కేసులో ఈడీ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. చార్జిషీట్‌కు సంబంధించిన కేసును విచారించడానికి నిందితులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా ఇతర నిందితులు కోర్టుకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు.నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక. యంగ్ ఇండియన్ లిమిటెడ్ (వైఐఎల్) ద్వారా ఏజేఎల్‌కు చెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.50 లక్షలకు సోనియా, రాహుల్ గాంధీ కొనుగోలు చేశారని ఈడీ అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్?కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ.

## గొర్రెల పంపిణీ కుంభకోణం

### -కాంట్రాక్టర్ నివాసంలో ఏసీబీ సోదాలు

**టి మీడియా, మే 2, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ కుంభకోణంలో కీలక ఎ ర ి ణ ా వ ం ం చోటుచేసుకుంది. కేసు దర్యాప్తు భాగంగా గురువారం రాత్రి కోకాపేటలోని యూవీ టవర్స్?లో కాంట్రాక్టర్? మొయినుద్దీన్ భార్య నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సోదాల్లో కీలక డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతడి ఖాతా నుంచి భార్య ఖాతాకు నగదు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. మొదటగా సోదాలను మొయినుద్దీన్ భార్య అడ్డుకోగా, అధికారులు సెర్చ్? వారెంట్? చూపించి సోదాలు చేశారు. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం అర్ధరాత్రి 2.30 గంటల వరకు చేశారు. రెండు కార్లను సీజ్? చేసి ఏసీబీ కార్యాలయానికి తరలించారు.గత ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో సుమారు రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు ఏసీబీ తమ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు డబ్బులు చెల్లించాల్సి ఉండగా ఆన్?లైన్?లో వారి ఖాతాలకు బదులు కొంతమంది బినామీల ఖాతాల్లో అప్?లోడ్? చేసినట్లు ఏసీబీ గుర్తించింది. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటు అప్పటి సంబంధిత మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్? ఓఎస్?డీగా పని చేసిన కల్యాణ్?ను అరెస్ట్? చేసింది. అయితే కేసు నమోదు కాగానే మొయినుద్దీన్?తో పాటు అతని కుమారుడు ఇక్రమ్, మరో కీలక నిందితుడు విదేశాలకు పారిపోయారు.



## క్రైస్తవంలోకి చేరిన వెంబడే..

### -చట్టాల నుంచి రక్షణ కోల్పోతారు

### -ఏపీ హైకోర్టు కీలక తీర్పు!

**టీ మీడియా మే 2,విజయవాడ:**
ఉమ్మడి గుంటూరుడ జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన చింతాడ ఆనంద్ అనే పాస్టర్.. తనను కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషించడంతో పాటు తనపై దాడికి పాల్పడ్డారని 2021లో చందోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాస్టర్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు, ఆ గ్రామానికి చెందిన ఎ.రామిరెడ్డి సహా మరో ఐదుగురి వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాధితులు కేసును కొట్టేయాలంటూ గతంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసుపై తాజాగా ఏపీ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా నిందితుల తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.అయితే ఈ కేసు విచారణ సంద్భంగా నిందితుల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి కీలక విషయాలను తీసుకెళ్లారు. తమ క్లైంట్‌పై ఫిర్యాదు చేసిన వ్యక్తి పదేళ్లుగా పాస్టర్‌గా పనిచేస్తున్నారని.. క్రైస్తవ మతంలోకి చేరిన

మిగతా 2లో

# టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా,మే 2,ఖమ్మం:**
ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.లి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్‌ట్రాక్నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు.క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డీఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు.లి

ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు.

ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం చాలాసంతోషమనిఅన్నారు.1979-80



రోజులలో 400 మీటర్ల పరుగు పందెంలో తాను పాల్గొన్నానని ఎంపీ గుర్తు చేశారుజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని, నేడు అదే స్టేడియంలో మంత్రి వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు, సౌకర్యాలు లేవని అన్నారు.లి క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు.
మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాలీబాల్ గ్రౌండ్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలు కూడా పరిశీలించి త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన సి.ఎం. కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువ పతకాలు సాధించిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.లి అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు."ఈ కార్యక్రమంలోలి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

### - భూక్యా వీరభద్రం

**టీ మీడియా,ఏప్రిల్ 22, కొణిజర్ల :**స్థానిక సంస్థలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మౌలికమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో స్థానిక సిపిఎం గ్రామ నాయకులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు,ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో సైడ్ డ్రైనేజ్ లేక వర్షాకాలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. అన్ని బజార్లకు సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. భర్తలు చనిపోయి ఒంటరి మహిళలు ఉన్న వారికి వితంతువుల పెన్షన్ అందటం లేదని . మహిళలు తమ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారని వారు తెలిపారు. భూమి లేని పేదలకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చదువుకున్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఆదుకోవాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 28న మండల కేంద్రంలో భారీ ప్రదర్శన మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపియం మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోతు హరిచంద్, వేలాద్రి వెంకటేశ్వర్లు, గోంగూర కనకయ్య, బాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి నిరుద్యోగులకు 100% రిజర్వేషన్

**-అమలు జరిగే వరకు పోరాటం**

**టీ.మీడియా.,మే2.,చింతూరు:**

**మన్యం బంద్ జయప్రదమ్** మెగా డీఎస్సీ కాదు ఏజెన్సీ నిరుద్యోగుల దగా డీఎస్సీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసి నిరుద్యోగులకు ఎన్నికల హామీ అమలు చేపట్టే వరకు పోరాటం ఆగదని ఏజెన్సీ మన్యం బంద్ సందర్భంగా గిరిజన ఆదివాసి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు

శుక్రవారం నాడు ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ మన్యం బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం నాడు చింతూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు వ్యాపార సముదాయాలు సంపూర్ణంగా బంధు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా చింతూరు ఆదివాసి అమరవీరుల సెంటర్ వద్ద ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు నిరుద్యోగులు రహదారిపై ఆందోళన చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంలో ఆదివాసి ఓట్ల కోసం అధికారంలోకి వస్తే ఏజెన్సీ



ఉపాధి ఉద్యోగ అవకాశాలను ఆదివాసీలకు 100% రిజర్వేషన్ చట్టం చేస్తానని ఆదివాసి నిరుద్యోగులకు అండగా ఉంటానని బహిరంగంగా హామీ ఇచ్చి రాష్ట్ర లో మెగా డీఎస్సీ పేరుతో ఆదివాసి ఉద్యోగాలను గిరిజనేతరులకు కట్టబెడుతున్నారని తక్షణమే ఏజెన్సీ జిల్లాల ఉపాధ్యాయ నియమకాన్ని నిలుపుదల చేసి ఏజెన్సీ ఆదివాసుల కోసం స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఆదివాసి సంఘ నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసులు హక్కులు సాధించడం ఆదివాసులందరూ రాజకీయాలకు అతీతంగా పోరాటాలను ఉధృతం చేయాలని గ్రామ గ్రామాన యువత గ్రామ పెద్దలు కదిలి వచ్చి పోరాటాన్ని నిర్వహించి 100% రిజర్వేషన్ సాధించేవరకు పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు ఈ పోరాటానికి ఆదివాసి ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు తెలియజేసినారు సిపిఎం పార్టీ చింతూరు మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు రాజ్యాంగబద్ధంగా హక్కులు

90% ఆదివాసీల్లో ఉన్న ప్రాంతంలో వారికి అన్యాయం జరిగే చర్యలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తక్షణమే ఉద్యోగ నియమకంపై ఆదివాసులకు స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని వారి చేసే పోరాటాలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పేగా ఎంపీటీసీ సున్నం నాగరాజు, గిరిజన సంఘం నాయకులు కారం సుబ్బారావు, పాండు నాగార్జున, పోడియం లక్ష్మణ్, ఉద్యోగ సంఘాల నాయకులు పండా కృష్ణయ్య, బొగ్గా ముత్తయ్య, తుర్రం వెంకటయ్య, రవి, ఆదివాసి సంఘాల నాయకులు పోడియం లక్ష్మణ్ సోడే, ప్రసాద్, సోడి శేషు, పాండు సుబ్బారావు, కారం సుందరయ్య, తుర్రం రామకోటి తదితరులు పాల్గొన్నారు,



## కుల గణన బృహత్తర కార్యక్రమం

**-ఓబీసీలకు మేలు చేసేందుకే ఈ ప్రక్రియ**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**టిమీడియా, మే 2ఖమ్మం:**

అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కుల గణనను కూడా నిర్వహించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్‌లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ గాంధీచౌక్, వెంకటగిరి బ్రిడ్జి, చర్చికాంపౌండ్, బోనకల్ క్రాస్‌రోడ్డు, జమ్మిబండ, జడ్పీసెంటర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కృషి భవన్ చౌరస్తా, గట్టయ్య సెంటర్ మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గట్టయ్య సెంటర్‌లో బిజెపి ఖమ్మం టూటౌన్ మండల అధ్యక్షులు దనియాకుల వెంకట నారాయణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్‌లో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుడుతుంటే రాహుల్ గాంధీ ఏదో ఉద్దరించినట్లు కాంగ్రెస్ నేతలు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారుఅనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.. కులగణనకు శ్రీకారం చుట్టిన మోడీకి ధన్యవాదాలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్, ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్‌వీఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజుకు అమెరికా ఆహ్వానం

**టీ మీడియా,మే 2,ఖమ్మం:**

గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలో జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు.ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, కన్వీనర్ సంగని రజనీకాంత్ పటేల్ ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్,మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ తదితరులు శుక్రవారం మధ్యాహ్నం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన మున్నూరుకాపు ప్రముఖులందరిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేందుకు గాను ఈ ఏడాది ఆగస్టు 30,31వ తేదీలలో అమెరికాలోని లీస్ బర్గులో మహాసభ నిర్వహిస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు.లీస్ బర్గ్ వీఏ 20176,లైమ్ స్టోన్ స్కూల్ రోడ్డులో ఉన్న డ్రోమవాళ్ల ఫామ్ 14980లో జరిగే మహాసభ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,పలు అంశాలపై చర్చించనున్నామని రజనీకాంత్ ఎంపీ వద్దిరాజుకు వివరించారు.





## డబుల్ బెడ్రూమ్ ల కు మార్పులు

**బీటలు వారుతున్న డబుల్ బెడ్ రూమ్ లు**

**- కూలిపోతయని ఆందోళన**

**టీ మీడియా,మే 2,భద్రాచలం :**

కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని మనుబోతుల చెరువు దగ్గర డబల్ బెడ్ రూమ్ లు నిర్మించి అసంపూర్తి గా వదిలేసింది. దీంతో అవి నిర్మాణ దశలోనే శిదిలావాస్తకు చేరుకున్నాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేసి నివాస యోగ్యం అయిన తర్వాత లబ్దిదారులకు పంపిణీ చేశారు. అయితే డబల్ బెడ్రూమ్ లను పొందిన లబ్దిదారులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గుమ్మాలు, కిటికీలు నచ్చలేదని కొందరు వాటిని తొలిగించి వేరే వాటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ పనుల కోసం డ్రిల్లింగ్ మిషన్ వాడుతుండటంతో పక్కనే ఉన్న ఇండ్లు బీటలు వారుతున్నాయని ఆరోపిస్తిన్నారు. అసలే శిదిలావస్తకు చేరుకున్న ఇండ్లకు మెరుగులు దిద్ది పంపిణీ చేసారని, ఇలా డ్రిల్లింగ్ మిషన్ తో పనులు చేపడితే రెండు అంతస్థులలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్లు సముదాయం కూలిపోయే అవకాశం ఉందని భయపడుతున్నారు.



## ఉత్తమ ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది

**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :**

అంకితభావంతో పని చేసిన ఉద్యోగులను అధికారులు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్, సీఆర్సీ గా పనిచేసి ఇటీవల రిటైర్డ్ అయిన వి.శ్రీనివాసులు ను సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ముప్పై ఒక్క సంవత్సరాల పాటు ఆర్టీసీ లో శ్రీనివాసులు ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో పనిచేసి సంస్థ అభ్యున్నతికి తన వంతు కృషి చేయడమే గాక పలు రివార్డులు అధికారుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.ఎన్నోసార్లు తన విధులలో టార్గెట్ కు మించిన ఆదాయాన్ని తీసుకువచ్చిన విషయాన్ని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ప్రతినిధులు సూర చంద్ర శేఖర్ గణేశ్ కుమార్ రిటైర్డ్ ఏంఈఓ శ్రీనివాస్ గౌడ్,డి. రాములు, బైరోజు చంద్ర శేఖర్,సాయి దరహాస్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు

**-ఓరుగంటి రమేష్ బాబు**

**టి మీడియా, మే 2, పినపాక ప్రతినిధి.:**

అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరిగినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుడు ఓరుగంటి రమేష్ బాబు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో

అవకతవకలు జరిగినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా వేదికగా ఆరోపిస్తున్న నేపథ్యంలో, శుక్రవారం మండల కేంద్రంలోని ఓరుగంటి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో దళితబంధు, కార్పొరేషన్ లోన్స్ ఎవరికిచ్చారో చెప్పాలని, సొంత పార్టీ కార్యకర్తల దగ్గరే డబ్బులు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక చేసిన నాయకులకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో విమర్శించే అర్హత లేదని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన బి ఆర్ ఎస్ కార్యకర్తలు కూడా జాబితాలో ఉన్నారన్న సంగతి గుర్తించాలన్నారు. ఇళ్లు లేని అర్హత గల నిరుపేదలందరికీ ఇళ్లు ఇచ్చే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఇదే ఎంపిక టిఆర్ఎస్ నాయకుల హయాంలో జరిగితే పైసలిస్తేనే ఇళ్లు అనే నినాదం తో పనిచేసే వాళ్ళని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాం లోనే ఇళ్లు వస్తాయని ప్రజలు నమ్మకంతో ఉన్నారని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు వస్తుందని అన్నారు. విడతల వారీగా ఇల్లు ఇస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ, బి ఆర్ఎస్ నాయకులు ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అని గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు ఇయ్యలేని వాళ్లు నియోజకవర్గానికి సుమారు నాలుగువేల ఇళ్లు ఇస్తుంటే ఓర్చుకోలేక ప్రజలలో అలజడి సృష్టించి లబ్ధి పొందాలని చూడటం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,రాబోయే రోజుల్లో నాలుగు విడతల్లో



నియోజకవర్గానికి సుమారు ఇంకా 12 వేల ఇళ్లు వస్తాయంటూ అందరికీ ఒకేసారి కేటాయించడం సాధ్యంకాదు కాబట్టి వేచివుండాలన్నారు. గత 10 సంవత్సరాలలో అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరూ కారు పార్టీ కారుకూతలని తిప్పికొట్టాలంటూ పిలుపునిచ్చారు.



## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి

**సబ్ స్టేషన్ ఎదుట గ్రామస్తుల ఆందోళన**

**టీ మీడియా,మే02, సింగరేణి (కారేపల్లి):**

విద్యుత్ ఘాతంతో ఐదు పాడి గేదలు మృతి చెందిన ఘటన శుక్రవారం కారేపల్లి మండలం బొక్కలతండ సమీపంలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి ఈదురుగాలులకు బొక్కలతండా సమీపంలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్తు లైను ఆరు స్తంభాలు నెలకొరిగాయి విద్యుత్తు స్తంభాలు పడిపోయిన విషయాన్ని రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు .విద్యుత్ సరఫరాను నిరుపేసినట్లు అధికారులు రైతులకు తెలిపారు ఈ క్రమంలో బొక్కల తండాకు చెందిన భానోత్ హతీరాం అనే రైతుకు చెందిన ఐదు పాడి గేదెలు మేతకు ఆ ప్రాంతానికి వెళ్లాయి. ఆ ప్రాంతంలో పడిపోయిన విద్యుత్ లైన్ ను తాకిన గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

**సబ్ స్టేషన్ ఎదుట గ్రామస్తులు ఆందోళన**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఐదు పాడి గేదెలు చనిపోయాయి అని ఆరోపిస్తూ బక్కలతండ గ్రామస్తులు కారేపల్లి క్రాస్ రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. విద్యుత్ స్తంభాలు పడిపోయాయని బుజ్జి అధికార్లకు సమాచారం ఇచ్చిన వారు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన ప్రాంతంలో విద్యుత్తు లైనుకు సరఫరా నిలిపివేశామని అధికారులు తెలిపారని, దీంతో పశువులను మేతకు ఆ ప్రాంతానికి పంపినట్టు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన విద్యుత్ లైన్ కు విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గేదెలు చనిపోయిన రైతుకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం

**-కందుల సంధ్యారాణి**

**టీ మీడియా,మే 2,గోదావరిఖని**



:భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో, శుక్రవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో, రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్, బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కందుల సంధ్యారాణి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత,జనగణన రాజ్యాంగం బద్ధంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింద అన్నారు.ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు.తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక,ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోమల మహేష్,జక్కుల నరహరి, మత్స్య విశ్వాస్,బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్,గుండ బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్,తోట కుమార్,పల్లికొండ నర్సింగ్. తడగొండ నరసయ్య,అంద రాజకుమార్,బుంగ మహేష్,శివరామకృష్ణ,ఇరుగురాల శివకుమార్,కాదాసి శంకర్,మామిడి వీరేశం. మంద రాజేష్,దండు పవన్ ప్రవీణ్,పద్మ,అపర్ణ,సుద్దాల సాయి చరణ్,మబ్బు శివ,అయితే పవన్ శివకుమార్,తోకల రాజు, కన్నూరి రజుకర్,జాతర్ల చంద్రయ్య,గద్దల దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస వాగ్దానాలను ప్రజల్లోకీ తీసుకెళ్లాలి

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**టీ మీడియా, మే 2, మేడ్చల్:**

“చలో వరంగల్” బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సభ విజయవంతం అవ్వడంతో ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132 – జీడిమెట్ల డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల వైఫల్యంపై, అసమర్థ పాలనపై నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి గల తేడాను తెలియజేయాలి. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి నాయకుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## కౌలు బకాయిలు వసూళ్ల కు ప్రత్యేక కార్యాచరణ

**చెల్లించకపోతే బహిరంగ వేలం -ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్**

**టీ మీడియా,మే02, సింగరేణి (కారేపల్లి):**

దేవదాయ శాఖ భూములకు సంబంధించి కౌలు బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం మాధారం గ్రామపంచాయతీ కార్యాలయంలో దేవదాయ సాగు భూముల వేలం పాటను ఈవో వేణుగోపాలాచార్యులు అధ్యతన నిర్వహించారు. ఈ వేలం పాటకు హాజరైన ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ మాట్లాడుతూ కౌలు చెల్లించకుండా ఉన్న బకాయి పడ్డ వాటిని ఈనెల 5వరకు స్పెషల్ డ్రైవ్ వసూళ్ల చేయటం జరుగుతుందని, అప్పటి వసూళ్లు కాని భూముల పాత కౌలు రద్దు చేసి కొత్తగా బహిరంగ వేలం వేయటం జరుగుతుందన్నారు.దేవదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పని సరిగా ప్రతి ఏటా కౌలు చెల్లించాలన్నారు. కారేపల్లి మండల పరిధిలో పర్సా అనంతరామయ్య ధర్మసంస్థ ఇల్లందుటౌన్ అనుబంధ దేవాలయాల్కైన ఇల్లందులోని శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం, గేటుకారేపల్లిలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాల క్రింద పట్టా భూములు ఉన్నాయన్నారు.2025–26, 2026–27, 2027–28 సంవత్సరాల కౌలుకు సంబంధించి ఈనెల 6వ తేదిన అయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద వేలం పాట ఉంటుందని తెలిపారు. అసక్తిగల రైతులు రూ.2వేలు ధరావత్తు చెల్లించి పాటల పాల్గనవచ్చాన్నారు. శుక్రవారం మాధారం లో నిర్వహించిన వేలం పాటను ఈనెల 6వ తేదికి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పర్సా సాయి లలిత్, శ్రీకాంత్ రెడ్డి, గణితి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## విజింజం అంతర్జాతీయ ఓడరేవు

కాంగ్రెస్‌ను ఉద్దేశించి శశిథరూర్, విజయన్ ముందే మోదీ వ్యాఖ్యానించారు. శశి థరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ కార్యక్రమం కొందమందికి నిద్రలేని రాత్రిని మిగులుస్తుంది. సందేశం ఎక్కడి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది” అని మోదీ చమత్కరించారు. అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌ల కోసం భారతదేశానికి ఈ ఓడరేవు కీలకమవుతుందని ప్రధాని తెలిపారు. దేశాభివృద్ధిలో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు.

## ఉచిత వేసవి హాకీ శిక్షణ శిబిరం

**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :**

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా హాకీ వేసవి శిక్షణ శిబిరం పెద్దమందడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దమందడి మండల పిఎసిఎస్ అధ్యక్షులు విష్ణువర్దన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న , మాజీ ఎస్ఎంసి చైర్మన్ రవి ,పిఎసిఎస్ డైరెక్టర్ నరేష్ ,గ్రామ పెద్దలు రాఘవేందర్, స్వామి, బుచ్చన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమందడి గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి హాకీ శిక్షణ శిబిరంలో పాల్గొని హాకీ సాధన చేసి రాబోయే టోర్నమెంట్లలో పాల్గొని మన గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వేసవి శిక్షణ శిబిరాన్ని పెద్దమందడి గ్రామంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పెద్దమందడి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి హాకీ శిబిరాన్ని పెద్దమందడి గ్రామ విద్యార్థులు మరియు సమీప గ్రామ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ యొక్క శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులకు తన వంతుగా మంచినీటి సౌకర్యాన్ని అందిస్తానని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరం జూన్ 6 వరకు కొనసాగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని హాకీ శిక్షకులు మన్యం తెలిపారు.



## బాధ్యత చేపట్టిన నూతన తహశీల్దార్

**టీ మీడియా, 2,వేంసూరు:** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో పని చేసిన నాటి తహశీల్దార్ ఏం. ఏ.రాజు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసి, నోటు దురుసుగా ప్రవర్తించడం,జర్నలిస్టులను అవమానించి తమ విధులకు ఆటంకం కలిగించి చిట్ట చివరకు జర్నలిస్టులకు క్షమాపణ చెప్పి తిరిగి అదే తీరుగా ప్రవర్తిస్తూ మార్పు చెందక పోవడంతో ప్రభుత్వం బదిలీ చేసి ప్రజలకు న్యాయం చేసింది. అనాకా ఇంచార్జి తహశీల్దార్ తో నెలలపాటు పరిపాలన కొనసాగింది.ఎట్టకేలకు ఇంచార్జి పాలనకు ప్రభుత్వం స్వస్తి పలికి తెర దించి పూర్తి బాధ్యతలతో నూతన తహశీల్దార్ ను నియమించగా శుక్రవారం అట్టి అధికారి తహశీల్దార్ జె.మాణిక్ రావు బాధ్యతలు చేపట్టారు.కార్యాలయ సిబ్బంది,గిరిదావర్ లు పూల బొకే లు ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు.ఇంచార్జిగా కొన్ని నెలలపాటు ప్రజలకు సుపరిపాలన అందించిన బాబ్జీ ప్రసాద్ తిరిగి కల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వేంసూరు తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మాణిక్ రావు గతంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ గా పని చేస్తూ బదిలీపై కలక్టరేట్ వెళ్ళి విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో వేంసూరు కు వచ్చినట్లు తాజా సమాచారం.